(మైథిలీ కథ)

# నిర్ణయాలు

రచన: హరిమోహన్ ఝా
తెలుగు: కాలిపు వీరభద్రుడు

ఏం చేస్తే ప్రజలకు మేలుచేకూరుతుందో ఆలోచించడానికి అవాళ ఉన్నత స్థాయిలో సమావేశం ఏర్పాటయింది. దేశం నలుమూలల్నుంచి ప్రతినిధులు వచ్చారు.

"అన్ని అనర్థాలకు మూలకారణము ధరల పెరుగుదల. నోట్ల ముమ్మరం వల్ల వస్తువుల ధరలు నిత్యమూ పెరిగిపోతూనేవున్నాయి. అంచేత మొట్టమొదటిగా బ్లాక్‌మార్కెటింగ్‌ను, అవినీతిని నిర్మూలించాలని నా అభిప్రాయం" అని ఓ మహాశయుడన్నాడు.

"అదెలా సాధ్యం? చిన్న దొంగలను పట్టుకోవటానికి వచ్చిన వాళ్ళంతా పెద్ద దొంగలాయె? ఈనాడు మనదేశములో కిందినుంచి మీదివరకు అందరూ దొంగలే అటువంటప్పుడు అవినీతిని ఎలా అరికడతాం? అంచేత మనము మొదట మనదేశములో నీతినిజాయితీలు నెలకొల్పేయేర్పాటుచేయాలి" అని రెండోవ్యక్తి అన్నాడు.

"నీతి నిజాయితీలంటూ ఉపదేశాలినంతమాత్రాన ఫలితముండదు. శిక్షలు కఠినముగా అమలు పరచాలి. అప్పుడే అవినీతి అంతం అవుతుంది. దెబ్బకు దెయ్యంకూడా పరుగెత్తుతోంది!" మూడో వ్యక్తికూడా తన నిర్ణయమును ప్రకటించాడు—

"శిక్షలిప్పుడు మాత్రం లేవుగనుకనా? ఏదయినా అమలు చెయ్యటంలో ఉంది. తనవారు, పైవారు అనే భేదం లేకుండా చట్టాన్ని అమలులో పెట్టాలి. దొంగనిల్వలు, కల్తీవ్యాపారాలు చేసినవాళ్ళకి శిక్షలుంటే మరొకరు అలాంటి తప్పుడు పని జేయడానికి సాహసించరు." నాలుగో వ్యక్తి అన్నాడు.

"చట్టరీత్యా శిక్షపడినంతమాత్రాన పనిపూర్తయిందని అనుకోకూడదు. అవినీతిపరుని సంఘంనుంచి వెలివెయ్యాలి. సమాజంలో చైతన్యంవచ్చిననాడు అవినీతి దానంతటదే అంతమవుతుంది. అయిదో ప్రతినిధి అన్నాడు.

"ఒక్క అవినీతి పోయినంతమాత్రాన సమస్య పరిష్కారంకాదు. ఉత్పత్తి పెరగాలి. అందరికీవస్తువులన్నీ సుళువుగాదొరికేటట్టు అందుబాటులో ఉండాలి. అంచేత వీలైనంత పెద్ద మొత్తంలో ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నాలు చెయ్యాలి" అరోవ్యక్తి అన్నాడు.

"సరే, ఉత్పత్తిఎలాగూ పెంచుతారు కాని ఓప్రక్క జనాభా భయంకరంగా డారిగిపోతుంది. వీళ్ళందరిపొట్టలు నింపెలా మెతుకుమెతుక్కి జనాలు మొగం వాచిపోతున్నారు. అంచేత యుద్ధ ప్రాతిపదికగా కుటుంబనియంత్రణ కార్యక్రమాలు వీలైనంత ఎక్కువగా చేపట్టాలి" అని ఏడోవ్యక్తి తన అభిప్రాయాన్ని తెలియజేసాడు.

"ప్రభుత్వం వారు బాకా ఊదినంత మాత్రాన సంతానోత్పత్తి తగ్గిపోదు స్త్రీలు, పురుషులు కామవాంఛని తగ్గించుకొని సంయమనంగా ఉండడము అలవాటుచేసుకోవాలి. అలాగయితే దానంతటదే సంతానోత్పత్తి తగ్గిపోతూంది. కాబట్టి బ్రహ్మచర్యం గురించి ప్రజలికి తెలియజెప్పాలి" అని ఎనిమిదో వ్యక్తి తన నిర్ణయాన్ని బయటపెట్టాడు.

"వీరులు ఎక్కువగావుంటే ఆదేశం శక్తివంతమయిన దవుతూంది. అందుకోసం పుష్టికరమయిన ఆహారము ప్రజలకందివ్వాలి. ప్రతిమనిషికీ పరిశుద్ధమైన పాలు సరఫరా చెయ్యడమొక్కటే మార్గం" అని తొమ్మిదో వ్యక్తి తన నిశ్చితాభి ప్రాయాన్ని తెలియజేసేడు.

## "జయశ్రీ" రచయిత(త్రు)లకు విజ్ఞప్తి

1989 సంక్రాంతి సందర్భంగా "జయశ్రీ" మాస పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేస్తున్నాం. 300 పేజీలకు తగకుండా ఉండే ఈ ప్రత్యేక సంచికకోసం ప్రత్యేక రచనలు పంపవల్సిందిగా రచయిత(త్రు)లను కోరుతున్నాం.

— ఎడిటర్

"జయశ్రీ" మాసపత్రిక

దుర్గాగ్రహారం, విజయవాడ

"తినడానికి పిడికెడు మెతుకులులేవు పాలుసరఫరా చెయ్యాలట పాలు! చాలి నంతమేత పెట్టలేక ప్రజలు అవుల్ని పెంచడమే మానుకుంటున్నారు. పాడి రానురాను తగ్గిపోతోంది. అంచేత, వ్యవసాయము పశుపాలనమీద ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలి" అని పదవ వ్యక్తి తన ఉద్దేశ్యాన్ని తెలిచేసాడు.

"బావుంది గాని, ఒక్క విషయము ఎరువులు, విత్తనాలు, వ్యవసాయానికి సంబంధించిన వస్తుసామగ్రి, నీటిపారుదలకి తగిన వసతులు- యివన్నీ దొరకడమే గగనమైపోతున్నాయంటూ రైతు

## అల్పజీవి

ఇన్నాళ్ళుగా
మనసులోనే నిద్రాణమైవున్న
కోరికలు, ఈరోజు
పడగలు విప్పుకుని
బుస్సుమంటూ పొంగుకుంటూవచ్చి
ప్రశ్నిస్తున్నాయి
ఇంకా తమకు విముక్తి? అని

ఎన్నాళ్ళుగానో
గుండెల్లోనే సమాధి
అవుతున్న ఆశయాలు
ఈరోజు ఎదురుతిరిగి
నిలదీస్తున్నాయి.
ఇంకా ఎన్నాళ్ళు తమకీచెర? అని
కొన్నాళ్ళుగా
మనసులోనే చిగురిస్తూ
రాలిపోతున్న
చిరు ఆశలు
అప్పుడు నోరుతెరిచి
ఇడిస్తున్నాయి,

ఇంకెన్నడూ మేము బయటపడేది?
అని

ప్రతిరోజూ
అంతర్సం ఘర్షణలలో
పోరాడుతూ,
ఆత్మవంచన చేసుకుంటూ,
ఈ నికృష్టపు సమాజంలో
నీతి- నిజాయితీలేని
మనుషుల మధ్య బ్రతుకుతూ
నాలోని కోరికలకూ
ఆశలకూ, ఆశయాలకూ
నేనేమని సమాధానం చెప్పుకోను?

నా అంతరాత్మను
ఇంకా ఎంతకాలమని ఓదార్చను?
బ్రతుకుభారం మోయలేక
చివరకు అసమర్థుడనై
ఈ జీవితానికి విముక్తి ఎన్నడా అని
ఎదురు చూస్తూ
గడపటం తప్ప
నేనెవరిని నిందించను!
నేనెవరిని అర్థించను!
నేనో అసమర్థుడను
నేనో అల్పజీవిని.

—పోలాడి వెంకటరావు

అంతా తెగగోలపెడుతున్నారు. ప్రతీ ఏడాది వరదలులేదా అనావృష్టి- వీటితో రైతులు చావు దెబ్బలు తింటున్నారు. ప్రజలకడుపులు మలమల మాడిపోయి వీపుతో అంటుకుపోతున్నాయి, ప్రభుత్వంవారి ఆర్థిక సహాయాలు ఆఫీసర్ల పొట్టల్ని పెద్దపెద్ద బెలూన్లలామార్చేస్తున్నాయి. ఏంటీకరప్షన్ డిపార్టుమెంటు వారు మరింత మెలకువతో పని చేయాలి. అని పదకొండవ వ్యక్తి అన్నాడు,

“పైవాళ్ళుయిచ్చే దాన ధర్మాలతో ప్రజలెంతకాలము బతుకుతారండీ, తమ కాళ్ళమీద తామునిలబడ్డానికి ప్రయత్నించాలిగానీ పేదరికాన్నీ, నిరుద్యోగాన్నీ పారదోలాలి విద్యావిధానంలో మార్పులు రావాలి, చిన్న, పెద్దతరహా పరిశ్రమలు అభివృద్ధిచెందాలి తలసరి ఆదాయము పెరగాలి లక్షలాది ప్రజలు పట్టెడన్నానికి మొగంవాచిఉన్నారు అంచేత ప్రభుత్వమువారు విలాసాలను, వ్యర్ధమయిన ఖర్చుల్ని మానివేయాలంటూ కట్టు దిట్టమయిన ఆంక్షలువిధించాలి” అని సభాధ్యక్షులయిన పన్నెండో వ్యక్తి తన నిర్ణయాన్ని తెలియజేసాడు-

అధ్యక్షుల మాటలకు మిగిలిన అందరూచప్పట్లుకొట్టారు లంచ్‌కి టైమయింది అందరూ లేచేరు-

అందరి ముందూ టీ, కట్‌లెట్స్, పులావ్, కేక్స్, అన్నం కూరలు, పూరీలు, స్వీట్సు, పళ్ళు, ఐస్‌క్రీమ్ మొదలైనవన్నీ కావలసినంత ఎక్కువగా పెట్టేరు. ప్రజల కష్టాల్ని గూర్చి చర్చించి చర్చించి ప్రతినిధుల గుండెలు కరిగిపోయి వున్నాయి. అంచేత అంతా భోజనం చెయ్యడంలోమునిగిపోయారు.

చేతులవీ కడుక్కొన్న తర్వాత అందరూ తమ ప్రయాణపు ఖర్చులు తీసుకున్నారు. ఒక్కరోజులోనే అన్ని విషయాలూ కులంకషంగా చర్చించలేంగాబట్టి పదిహేనురోజులు గడిచాక యిలాటిదే మరొక సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అందరూ నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత అందరూ సిగార్సు కాల్చుకుంటూ తమ తమ కార్లలో కూర్చున్నారు. *

### “వార్నింగ్”

ఎప్పుడో<br>
ఓసారి విన్నాను<br>
కమనీయఫిడేలు రాగాలు!<br>
ఇప్పుడు<br>
ప్రతిక్షణం<br>
వింటున్నాను<br>
భయపెట్టే తోడేళ్ళ సరాగాలు !

-ఉజ్వల ప్రసాద్

